# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 19 జూన్ , 2024 | పేజీలు : 04




## బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ అశోక్ కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాల జిల్లా ప్రతినిధి :** జగిత్యాల జిల్లా ఎస్పీగా బదిలీపై వచ్చిన అశోక్ కుమార్ మంగళవారం బాద్యతలు స్వీకరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 28 మంది ఐపిఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది. దీనిలో భాగంగా జగిత్యాల ఎస్పీగా ఉన్న సన్‌ప్రీత్ సింగ్‌ను సూర్యాపేట ఎస్పీగా బదిలీ చేసి, ఇక్కడికి మంచిర్యాల డిసిపి గా విధులు నిర్వహిస్తున్న అశోక్ కుమార్‌ను నియమించింది. మంగళవారం రాత్రి డిపివో కార్యాలయంలో బాద్యతలు స్వీకరించిన అశోక్ కుమార్‌ను జిల్లాలోని డిఎస్పీ, సిఐ, ఎస్ఐలు కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.



# దుక్కులు దున్ని దిక్కులు చూస్తున్న అన్నదాతలు

**ప్రజాపక్షం / గొల్లపల్లి :** చినుకు జాడ లేక రైతులు అల్లాడిపోతున్నారు. వర్షాకాలం ప్రారంభమై రెండు వారాలు దాటుతున్న నైరుతి రుతుపవనాలు పలకరించడం లేదు. దుక్కులు దున్ని దిక్కులు చూస్తూ చినుకు రాక అల్లాడుతున్న రైతులు. ఆకాశం రోజు మేఘావృతమైనప్పటికి వాన పడడం లేదు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని పలు గ్రామాలలో చినుకు రాలక అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. ఎండలు దంచి కొడుతుండడంతో ఇవేమి ఎండలు బాబోయ్ అంటూ తలలు పట్టుకుంటున్నారు. రోహిణి కార్తె ముగిసి మృగశిర కార్తె ప్రారంభమై సగం పాదం దాటింది. సాధారణంగా ఈ కార్తె నుండి వర్షాలు కురుస్తాయి. కానీ ఇప్పటికి 40 నుండి 43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ ఎండల తాకిడికి జనం విల విలాడిపోతున్నారు. వాతావరణం ఎప్పుడు చల్లబడుతుందా, ఎప్పుడు వర్షాలు కురుస్తాయా అని ఎదురు చూస్తున్నారు. ఏటా ఈ సమయంలో సాధారణానికి మించి వర్షాలు పడితే రైతులు విత్తనాలు విత్తుకునే వాళ్లు. దుక్కులు దున్ని విత్తనాలు వేసేందుకు సిద్దంగా ఉన్న రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. తొలకరి జల్లు పడగానే వ్యవసాయ పనులకు సన్నద్ధమవుతున్నారు. ఆశించిన రీతిలో పంట దిగుబడి రావాలని ఇష్టదైవాలకు మొక్కులు తీర్చుకుంటున్నారు. గతేడాది ఈ సమాయానికి నారు పోయగా ఈ యేడు భిన్నంగా తయారైంది. దుక్కి దున్ని నారు పోసుకుందామని విత్తనాలు సిద్ధం చేసుకుని రైతులు ఎదురుచూస్తున్నారు. ఏటా జూన్ లో వర్షాలు ప్రారంభమై జూలై, ఆగస్టు మాసాలు అత్యధికంగా కురుస్తాయి.జూన్‌లో కనీసం సాధారణ వర్షాపాతం నమోదైన రైతులు పంటలు వేస్తారు. భారీ వర్షాలు కురిసే నాటికి పంటలు దెబ్బతినకుండా ఉంటాయి. వర్షాలు ఆలస్యంగా కురిస్తే పంట దిగుబడులు తగ్గతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సారి రైతులు ఆశించిన సమయానికి వర్షాలు కురుస్తాయనే ఆశతో సాగు పెరుగుతుందని ఆశించారు. ఆరుతడి పంటలను పండించే రైతులు మే నెల నుండి వేసవి దుక్కులు దున్ని భూమి చదును చేసుకున్నారు. వర్షాలు కురిసిన వెంటనే మరోసారి దుక్కి దున్ని అచ్చు కొట్టి విత్తనాలు వేయడానికి సిద్దంగా ఉన్నారు. పత్తి పంటను సాగు చేసే రైతులు కొన్ని గ్రామాల్లో దుక్కులు దున్ని అచ్చుకొట్టి విత్తనాలు వేసేందుకు వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. వరి పంటను సాగు చేసే రైతులు మాత్రం వ్యవసాయ బావుల వద్ద వరి నార్లు పోస్తున్నారు.గత సంవత్సరం జూన్ 9నజిల్లాలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. జూన్ నెలలో సాధారణ వర్షాపాతం కంటే 143శాతం అధిక వర్షం నమోదయింది. ఈసారి వర్షాలు సరైన సమాయానికి పడతాయో లేదో అన్న ఆందోళనలో ఉన్నారు రైతులు. ఏది ఏమైనా ఈసారి రైతులను వరుణుడు కరుణించి గట్టెక్కిస్తాడో అనావృష్టితో ముంచుతాడో వేచి చూడాల్సిందే.

## అందుబాటులో లేని ఎరువులు-విత్తనాలు



**ప్రజాపక్షం/చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని ప్యాక్స్ లో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో లేవని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని ఉద్దేశంతోనే పాక్స్ చైర్మన్ విత్తనాలు, ఎరువులు సొసైటీలో అందుబాటులో ఉంచడం లేదని కాంగ్రెస్ నాయకులు పులి సత్యం ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ చందుర్తి సహకార సంఘంలో విత్తనాలు, ఎరువులు అందుబాటులో లేవనే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, చందుర్తి సొసైటీలో ఒక లోడ్ ఎరువుల బస్తాలు అందుబాటులో ఉన్నాయని ఏడి తెలిపారని అన్నారు. తీరా సొసైటీ కి వెళ్లి చూడగా కేవలం 29 ఎరువుల బస్తాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, అవి కూడా పూర్తిస్థాయి నాణ్యతతో లేవని అన్నారు. ప్రస్తుత చైర్మన్ సొసైటీని తన సొంతానికి వాడుకుంటున్నాడని, గత నాలుగు సంవత్సరాలుగా ఎంత మొరపెట్టుకున్న రైతులతో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం లేదని ఆరోపించారు. సొసైటీ లాభనష్టాల గురించి ఏ రోజు ఆయన బహిర్గతం చేయలేదని , ప్రస్తుతం రైతులు పంటలు వేయడానికి సిద్ధం అవుతున్నప్పటికీ విత్తనాలు ఎరువుల బస్తాలు సొసైటీలో అందుబాటులో లేకపోవడం సిగ్గుచేటని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో ఈసారి వరి ధాన్యం కొనుగోలు పక్కాగా సాగాయని, గతంలో లాగా ఒక్కో రైతుకు రెండు నుండి మూడు క్వింటాళ్లు కటింగ్ చేయలేదని అన్నారు.ఇప్పటికైనా సొసైటీ వారు స్పందించి రెండు మూడు రోజులలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సొసైటీలో అందుబాటులో ఉంచాలని లేనియెడల రైతుల తరఫున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## ప్రభుత్వ విప్‌ను కలిసిన కలెక్టర్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి**

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందీప్ కుమార్ ఝా మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి రాగా స్టేట్ ఛాంబర్లో జిల్లా కలెక్టర్ కలిసి పూల మొక్క అందజేశారు.

## ఎమ్మెల్యే దృష్టికి ఆర్టీసీ బస్సుల సమస్యలు

* వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



వార్త లోపల పేజీలో...

టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ, ఇంజనీరింగ్ విభాగంపై

## మంత్రి పొన్నం సీరియస్

- అనుమతి లేని భవన నిర్మాణాలపై సమగ్ర దర్యాప్తు
- అధికార దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవు
- కార్పొరేషన్ ఆదాయం పెంపుపై ప్రత్యేక దృష్టి

వార్త మెయిన్‌లో...



## పిడుగు పాటుకు గేదె మృతి

**ప్రజాపక్షం/బోథ్ :** సోమవారం రాత్రి పిడుగులతో పాటు వర్షం కురిసింది. ఈ క్రమంలో వర్షంతో పాటు పిడుగు పడటంతో బోథ్ మండలం కుచులాపూర్ గ్రామం ఒక గేదె మృతి చెందింది. వర్షం ప్రారంభం కావడంతో కుచులాపూర్ కు చెందిన కిన్నెర గంగారెడ్డి అనే రైతు గేదెను కొట్టం వద్ద కట్టివేశారు. అయితే అక్కడ పిడుగు పడటంతో ఆ గేదె అక్కడికక్కడే చనిపోయింది. రైతు ఆర్థికంగా నష్టపోయారు.

## కరెంటు షాక్ తగిలి నాలుగు ఆవులు మృతి



**ప్రజాపక్షం/కొత్తపల్లి :** కరెంటు షాక్ తగిలి నాలుగు ఆవులు మృతి చెందిన సంఘటన కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కోరుకంటి సత్యనారాయణకు చెందిన ఆవులు నీరు తాగేందుకు వాగులోకి వెళ్లగా కాల్వ శ్రీనివాస్ పారే వాగులో అక్రమంగా మోటార్ వేసి తన పొలంలోకి నీరు తరలిస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు వైర్లు తగిలి ఆవులు మృతి చెందాయి. మృతి చెందిన ఆవుల విలువ సుమారు రూ.2.5 లక్షలు ఉంటుందని తెలిపారు. చనిపోయిన ఆవులను చూసి రైతు పెట్టిన కన్నీరు పలువురికి కంట తడి పెట్టించింది. ప్రభుత్వపరంగా రైతును ఆదుకోవాలని కోరారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/శంకరపట్నం :** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వివిధ గ్రామాలకు చెందిన 29 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ పంపిణీ చేశారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉమ్మెత్తల సరోజన, జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పిసిసి మెంబర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోకవోని బసవయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి ఇసాముద్దీన్, బిసి సెల్ మండల అధ్యక్షుడు నాంపల్లి తిరుపతి తదితరులున్నారు.

## రాజన్న ఆలయంలో అన్నదానం

**ప్రజాపక్షం/పెగడపల్లి:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాత పెగడపల్లి మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు, ప్రజాపక్షం దినపత్రిక రిపోర్టర్ కాసం శ్రీనివాస రెడ్డి సరిత సహకారంతో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు స్వామివారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఒరుగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి రామచంద్రం, ఉపాధ్యక్షులు గర్వందుల శేఖర్ గౌడ్, ప్రచార కార్యదర్శులు మాసూరి పార్థసారథి, మాదారపు కిషన్ రావు, మాజీ చైర్మన్ మాదారపు కరుణాకర్ రావు, మాజీ సర్పంచ్ తాటిపాముల రాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర రాములు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుల సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి

✻ వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శ్రీనివాస్

**ప్రజాపక్షం/కోరుట్ల :** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామ మాజీ సర్పంచ్ గడిల గంగా ప్రసాద్ మంగళవారం రోజున వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గంభీర్‌పూర్, తాండ్రియాల గ్రామాలకు ఒక సంవత్సరం క్రితం వరకు రెండు బస్సులు మా ఊరికి నడుస్తుండేవని, ఒక్కొక్క బస్సు దాదాపుగా 8 ట్రిప్పులు ఆ బస్సు తిరిగేవి, గత కొన్ని నెలల క్రితం ఒక బస్సులు నిలిపివేసి ఒకే బస్సుతో ప్రయాణం సాగిస్తున్నారని, ప్రయాణికుల రద్దీ పెరగడం వలన ప్రతిరోజు తాండ్రియాల, గంభీర్ పూర్ గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతూ అత్యంత ప్రమాదకరమైన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యేతో చెప్పారు. గతంలో ఉన్నట్టు మా ఊరికి రెండు బస్సుల సౌకర్యాన్ని కల్పించాలని, అలాగే గతంలో కోరుట్ల నుండి యాదగిరి గుట్ట వరకు బస్సు సౌకర్యం ఉండేదని, దానిని మళ్లీ యథావిధిగా కొనసాగించాలని కోరారు. కోరుట్ల నుండి హైదరాబాద్ కు ఉదయం 7 గంటలకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ బస్సు సరిపోక ప్రతిరోజు 30 నుంచి 40 మంది కాలేజీ విద్యార్థులు హైదరాబాద్ వెళ్లడానికి రోడ్డుమీద నిర్రీక్షించడం జరుగుతుందని తెలిపారు. కోరుట్ల నుండి హైదరాబాదుకు మరొక బస్సు పెంచాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల ఆర్టీసీ డిఎం తో ఫోన్లో మాట్లాడి విషయం తెలిపారు. డిఎం సానుకూలంగా స్పందించి వీలైనంత తొందరలో ఇట్టి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వివరించడం జరిగింది. వెంటనే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఫోన్లో మాట్లాడి తాండ్రియాల మాజీ సర్పంచ్ గడిల గంగా ప్రసాద్ చెప్పిన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి, వెంటనే వీటిని వీలైనంత తొందరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గడిల గంగ ప్రసాద్ మాట్లాడుతూ కథలాపూర్ మండలంలోని కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో వారు వెంటనే సానుకూలంగా స్పందించి వీలైనంత తొందరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడి చెప్పిన సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు తాండ్రియాల గ్రామ మాజీ సర్పంచ్ గడిల గంగ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.



## ఫీల్డ్ అసిస్టెంట్‌గా సుభాష్‌నే కొనసాగించాలి

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలో ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు ఏకమై గతంలో సస్పెండ్ అయిన భాష అనే ఫీల్డ్ అసిస్టెంట్ కు ఫీల్డ్ అసిస్టెంట్ గా ఆర్డర్స్ ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం ఆందోళన చేపట్టారు. అనంతరం ఎంపీడీవో రవీందర్ రెడ్డి కి గ్రామపంచాయతీ కార్యదర్శి మనోజ్ కు గ్రామస్తులు ఉపాధి హామీ కూలీల తో కూడిన సంతకాల సేకరణ వినతి పత్రం అందజేశారు. అనంతరం గ్రామస్తులు ఉపాధి హామీ కూలీలు, పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ ఇప్పుడు విధులు నిర్వహిస్తున్న ఫీల్ అసిస్టెంట్ సుభాష్ ను కొనసాగించాలని, గతంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేసిన గ్రామానికి చెందిన భాష అనే వ్యక్తి ఉపాధి హామీ పనులలో అవినీతికి పాల్పడ గా అప్పటి కలెక్టర్ శరత్ కుమార్ సస్పెండ్ చేశారు. ఉపాధి హామీ పనులలో సీనియర్ మేట్ గా పని చేస్తున్న గుజ్జేరి సుభాష్ ఫీల్డ్ అసిస్టెంట్ గా కొనసాగారు.



అప్పటినుండి ఇప్పటివరకు ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా ఉపాధిహామీపనులను సక్రమంగా నిర్వర్తిస్తున్నారని, అప్పటి పంచాయతీ పాలకవర్గం ఫీల్డ్ అసిస్టెంట్ గా సుభాష్ కొనసాగుతాడని తీర్మానం కూడా చేశారని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ గా సుభాష్ ను కాకుండా భాషను ఫీల్డ్ అసిస్టెంట్ గా విధుల్లోకి తీసుకుంటే తీవ్ర ఆందోళన చేపడతామని వినతి పత్రంలో ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువజనసంఘాలు, మహిళా సంఘాలు, రాజకీయపార్టీల నాయకులు, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

## నరసింహుడి సన్నిధిలో నూతన ఎస్‌పి పూజలు



**ప్రజాపక్షం/ధర్మపురి :** ప్రముఖ పుణ్యక్షేత్రం, జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారిని మంగళవారం జగిత్యాల నూతన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం దర్శనార్థం క్షేత్రానికి వచ్చిన ఎస్పీని ఆలయ అధికారులు సాంప్రదాయ రీతిలో మేళతాళాలతో స్వాగతం పలికారు. ప్రధానాలయం శ్రీ యోగానంద లక్ష్మీ నృసింహుడి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించిన అనంతరం వేదపండితులు, అర్చకులు నూతన ఎస్పీకి ఘనంగా వేదాశీర్వచనం అందించారు.ఆలయ సూపరింటెండెంట్ కిరణ్ స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ ఎలపాటి రాం నర్సింహారెడ్డి, ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్, బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డి, ఆలయ సీనియర్ అసిస్టెంట్, వేదపండితులు రమేష్ శర్మ, ముత్యాల శర్మ పాల్గొన్నారు.

## చినుకు పడిందా...కరెంటు గోవిందా...

20 గంటల పాటు నిలిచిన విద్యుత్ సరఫరా

**ప్రజాపక్షం/బోథ్ :** భారీ వర్షాలు...ఈదురు గాలులతో కూడిన వర్షాలకు విద్యుత్ స్థంభాలు నేలకొరగడంతో సుమారు 20 గంటల పాటు విద్యుత్ నిలిచిపోయి అనేక గ్రామాలు అంధకారంలో మగ్గాయి. దీంతో మండలంలోని కౌఠ(బి), కన్నట్ల గ్రామాలతో పాటు బోథ్ మండల కేంద్రంలోని ప్రజలు విద్యుత్ లేక తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు. ఒక వైపు విద్యుత్ లేకపోవడం మరో వైపు వేడిమి కారణంగా ప్రజలు నానా అవస్థల పాలయ్యారు. చిన్న గాలి వీచినా కరెంటు నిలిచిపోవడం బోథ్ మండలంలో నిత్యాకృత్యం అయిపోయింది. పలు మార్లు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుండటంతో ప్రజలు విద్యుత్ శాఖ పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. బోథ్ పట్టణంలో ఎన్ని సార్లు కరెంటు పోతోందో అధికారులకే తెలియాలంటూ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సందర్భాలలో విద్యుత్ లేక నీటి కోసం నానా అగాచాట్లు పడాల్సివస్తోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరి కొన్ని సందర్భాలలో లో ఓల్టేజి ఉంటూ కనీసం ఫ్యాన్లు కూడా తిరగని పరిస్థితి ఏర్పడుతున్నదని ప్రజలు వాపోతున్నారు.విద్యుత్ అంతరాయం వల్ల సెల్ ఫోన్‌లు కూడా పని చేయటం లేదు...అయితే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు విద్యుత్ శాఖ ఏఈ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది శ్రమించి సుమారు 20 గంటల తరువాత విద్యుత్ ను పునరుద్ధరించారు. మంగళవారం మధ్యాహ్నం విద్యుత్ పునరుద్ధరణ కావడంతో ప్రజలు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. ఆ తరువాత మంగళవారం సాయంత్రం మళ్లీ 10 నుంచి 15 నిమిషాల పాటు మళ్లీ కరెంటు నిలిచిపోవడంతో ప్రజలు కొంత అసహనం వ్యక్తం చేశారు. ప్రతిసారి కరెంటు నిలిచిపోతుండటంతో విద్యుత్ అధికారుల పనితీరుకు ఇది అద్దం పడుతోందని వ్యాఖ్యానించారు.

## ఇజిఎస్ సిబ్బంది రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** మూడో విడత సామాజిక తనిఖీలలో భాగంగా మంగళవారం ఎంపిపి పావని ఆధ్వర్యంలో ప్రజావేదికలో డిఆర్‌డిఓ శ్రీధర్ పాల్గొని వివిధ గ్రామాలలో అధికారుల బృందం తనిఖీ చేసిన వివరాలను పరిశీలించి ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేశారు. రైతులు పంట వ్యర్థాలను కాల్చే క్రమంలో రోడ్డుకి ఇరుపక్కల ఉన్న చెట్లు దగ్ధమైతున్నాయని పేర్కొన్నారు. చెరువులలో అనధికారికంగా వ్యక్తులు జెసిబిలతో మట్టిని తరలించుకుపోతున్నారని, వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు. ఈజీఎస్ సిబ్బంది రికార్డులలో పొరపాట్లకు తావివ్వకుండా పనిచేయాలని కోరారు. ఏడిఆర్డిఓ సంధ్యారాణి, అంబుడ్స్‌మెన్ లక్ష్మి నారాయణ, విజిలెన్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపిడిఓ పుల్లయ్య, ఎంపిఓ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం



✻ ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి

**ప్రజాపక్షం /ధర్మపురి :** నిత్యం ఎంతో ఒత్తిడితో కూడిన మానవుని జీవితంలో క్రీడలు ఆడటం ద్వారా ఎంతో మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయని ధర్మపురి సీఐ ఎలపాటి రాం నర్సింహారెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో పోలీస్, ప్రెస్ టీం లమధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ జరుగగా పోలీస్ జట్టు 25 పరుగుల తేడాతో ప్రెస్ టీం పై విజయం సాధించింది. పోలీస్ టీంలో ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్ అత్యధికంగా 40 పరుగులు చేయగా, ప్రెస్ తరుపున సంతోష్ 25 పరుగుల అత్యధిక స్కోర్ చేశాడు. మ్యాచ్ అనంతరం విజేతకు, రన్నరప్ లకు సీఐ ట్రోఫీలను అందించారు. ఈ సందర్భంగా సీఐ రాం నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. పోలీసులు, పాత్రికేయులు ప్రతినిత్యం ఎంతో ఒత్తిడితో కూడిన వృత్తిలో పనులు చేస్తుంటారని, ఆటవిడుపుగా ఇలాంటి క్రీడాపోటీలో పాల్గొనడం ద్వారా తిరిగి పునరుత్తేజంతో మరింత ఉత్సాహంగా విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. పోలీస్, ప్రెస్ మధ్య సమన్వయం ఉన్నప్పుడే సమస్యల పరిష్కారం దొరుకుతుందని సీఐ అన్నారు. కార్యక్రమ నిర్వాహకుడు లశెట్టి మహేష్ ను సీఐ రాం నర్సింహారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి, బుగ్గారం, గొల్లపెల్లి ఎస్ఐలు ఉదయ్, శ్రీధర్‌రెడ్డి, సతీష్, సీనియర్ పాత్రికేయులు రామకిష్టయ్య, పోలీసులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## బిజిగిరి షరీఫ్ దర్గా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**ప్రజాపక్షం/జమ్మికుంట :** జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గాలో మంగళవారం ఉర్సు ఉత్సవాలలో భాగంగా గంధాలను తీసుకువచ్చి హజ్రత్, సయ్యద్ ఇంకుషావలి సమాధులకు వస్త్రాలను హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి ఒడితెల ప్రణవ్ సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజిగిరి షరీఫ్ దర్గాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ఇక్కడికి భక్తులు కులాలకు, మతాలకు అతీతంగా వచ్చి మొక్కులు చెల్లించుకుంటారని, కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్మకం, విశ్వాసంతో వస్తుంటారని తెలిపారు. బాబా ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, నియోజకవర్గంలో పాడి పంటలు సమృద్ధిగా ఎదగాలని దేవుడిని కోరుకున్నానని తెలిపారు. దర్గా కమిటీ సభ్యులతో పాటు కాంగ్రెస్ నాయకులు మల్లయ్య, తదితరులున్నారు.

# నేతకాని కులం పేరును రికార్డుల్లో సరి చేయించిన దుర్గం రాజేష్




ప్రజాపక్షం/నస్పూర్ : ప్రభుత్వ రికార్డులో గత పదేళ్లుగా నేతకానికి బదులుగా నెట్కని, నేతానిగా కులం పేరు తప్పుగా ఉండడంతో సరి చేసేందుకు పదేళ్ల శ్రమించాల్సి వచ్చిందని నేతకాని మహార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ అన్నారు. మంగళవారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేతకాని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 నుండి కులం పేరు తప్పుగా సర్టిఫికెట్ రావడంతో ఉద్యోగ, ఉపాధి, ఉన్నత విద్య విషయాల్లో నేతకాని యువత ఉద్యోగాలను కోల్పోవాల్సి వచ్చిందని, ఉద్యోగులు ప్రమోషన్ల విషయంలోనూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. కులం పేరును రికార్డుల్లో సరిచేయడం వలన సుమారు 20 లక్షల మంది నేతకానిలకు కులం సర్టిఫికెట్ల సమస్య తీరిందని అన్నారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా సాధించామని ఇందుకు సహకరించిన సాంఘిక సంక్షేమ శాఖ అధికారలకు, కుల సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కామెర ప్రకాష్, కలాలి నర్సయ్య, జాడి రాజారెడ్డి, అధికార ప్రతినిధి గొల్ల రాజమల్లు, న్యాయ సలహాదారు అడ్వకేట్ సల్లూరి మహేష్, సంయుక్త కార్యదర్శి గోమాస రాజం, యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సంతోష్ ఉపాధ్యక్షుడు యువరాజ్, సునార్కర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల మెరిట్ జాబితా విడుదల

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : జాతీయ ఆరోగ్య మిషన్‌లో భాగంగా ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల మెరిట్ జాబితాను విడుదల చేసినట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి తుకారాం భట్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జాతీయ ఆరోగ్యమిషన్‌లో భాగంగా పొరుగుసేవల ప్రాతిపదికన అర్హత గల పోస్టుల నియామకానికి అభ్యర్థుల తాత్కాలిక మెరిట్ జాబితాను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలోని నోటీసు బోర్డులో, అదేవిధంగా వెబ్ సైట్ www. asifabad. telangana. gov. in నందు పొందుపరిచినట్లు తెలిపారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 19 నుండి 25 వరకు సాయంత్రం 5 గంటల లోపు కార్యాలయంలో తగిన ఆధారాలతో సంప్రదించవచ్చునని తెలిపారు.

## మోడల్ స్కూల్ ఇంటర్ ప్రవేశాల రెండవ ఎంపిక జాబితా విడుదల

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి సంబంధించిన రెండవ ఎంపిక జాబితా విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి జాబితా ప్రవేశాల తర్వాత వివిధ గ్రూపుల్లో మిగిలిన 81 సీట్లను భర్తీ చేయుటకు రెండవ జాబితా విడుదల చెసినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 19 మరియు 20వ తేదీల్లో ధృవ పత్రాల పరిశీలనకు హాజరు కావాలని సూచించారు. ఇచ్చిన గడువు లోపు హాజరు కాని విద్యార్థుల సీటు రద్దు చేయబడుతుందని తెలిపారు.

## గృహజ్యోతి పథకం దరఖాస్తుల స్వీకరణ..



ప్రజాపక్షం/దిల్వార్పూర్ : మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో విద్యుత్ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతోంది.దీనిలో భాగంగా మంగళవారం రోజు మండలంలోని లబ్దిదారులు గృహ జ్యోతి సంబంధిత దరఖాస్తులను సమర్పించారు.అనంతరం జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ మాట్లాడుతూ,గృహజ్యోతి పథకం అమలు కాని వారు లేదా ఏదైనా సంబంధిత సమస్యలు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## నిర్మల్‌లో విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : విద్యుదాఘాతానికి గురై వ్యక్తి మృతిచెందిన ఘటన నిర్మల్ పట్టణంలో చోటుచేసుకుంది. గొల్లపేట్ కాలనీకి చెందిన ప్రమోద్(31) వృత్తిరీత్యా హోటల్లో పని చేస్తున్నాడు. అతడు ఇంటి బయట ఉన్న సమయంలో పక్కనే ఉన్న హైటెన్షన్ తీగలకు తగిలి ప్రమాదానికి గురయ్యాడు. అపస్మారకస్థితికి చేరుకున్న ప్రమోద్‌ను వెంటనే చికిత్స నిమిత్తం స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

## భావితరాల భవిష్యత్తుకు ప్రకృతిని కాపాడాలి



ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : భావితరాల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ ప్రకృతి పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి. సంజీవరెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ప్రగతి మైదానంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తూ ఉండాలని కోరారు. స్వచ్ఛమైన గాలి, నీరు మన అందరికీ అవసరమని పేర్కొన్నారు. వృక్షో రక్షతి రక్షితః అనే విధంగా ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని సూచించారు. వృక్షాలను మనం ఎంత ఎక్కువ కాపాడితే జీవకోటి ప్రాణాధారమైన ప్రాణవాయువు అంత ఎక్కువ లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు వీలైనన్ని ఎక్కువ మొక్కలను నాటాలని కోరారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల సౌకర్యార్థం కావలసిన అన్ని సదుపాయాలను కల్పిస్తుందని వీటిని ఉద్యోగులు సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం వి. పురుషోత్తమ రెడ్డి, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, డిజిఎం పర్సనల్ కార్పొరేట్. అజయ్ కుమార్, డిజిఎం పర్సనల్ పి. అరవింద రావు, డిజిఎం ఏరియా వర్క్ షాప్ రవీందర్, సర్వే అధికారి వెంకటేశం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, ఫారెస్ట్ ఆఫీసర్ రమణ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, సీనియర్ పిఒ కాంతారావు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షను రద్దు చేయాలి : ఎన్ఎస్‌యుఐ



ప్రజాపక్షం/బైంసా : బైంసా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నీట్ పరీక్షని రద్దు చేయాలని ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బాల్మూర్ పిలుపు మేరకు నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్.ఎస్.యు.ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజాద్ షేక్ మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని ప్రక్షాళన చేయాలని నీట్ పరీక్ష నిర్వహణకు రాష్ట్రాలకు అనుమతి ఇవ్వాలని,పూర్తి కచ్చితత్వంతో పరీక్షలు నిర్వహించు కుంటామని తెలిపారు.నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలు పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.గ్రేస్ మార్కులు వచ్చిన వారికి తిరిగి పరీక్ష నిర్వహిస్తామని కేంద్ర,సుప్రీంకోర్టు కు తెలిపింది.ఇది సరైంది కాదు..గతంలో జరిగిన పరీక్షను రద్దు చేసి తిరిగి మరో సారి పరీక్ష నిర్వహించాలని.కేంద్ర ప్రభుత్వ మంత్రి వర్గ ప్రమాణ స్వీకార హడావిడిలో నీట్ ఫలితాలు విడుదల చేసిందనీ 24 లక్షల మందికి పైగా వారి భవిష్యత్తు అంధకారంలో పడిందని ఆయన అన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణలోని కేంద్రమంత్రులు సమాధానం చెప్పాలని, కేంద్ర ప్రభుత్వం దిగి రాకపోతే ఢిల్లీలో ఆందోళన చేస్తామన్నారు. నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ మా ఆందోళన కొనసాగుతుది అని మరొక్క సారి గుర్తు చేశారు.

## ఎన్ఎంఎంఎస్ లో జెడ్‌పిఎస్ఎస్ విద్యార్థుల ఎంపిక



ప్రజాపక్షం/పెంచికల్ పేట్ : ఆర్థికంగా వెనుకబడిన, ప్రతిభ గల విద్యార్థులను ఆదుకొనేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్ఎంఎంఎస్) పథకాన్ని అమలు చేస్తోంది. 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఏటా ఉపకారవేతనాన్ని అందిస్తోంది. ఈ పరీక్షకు సంబంధించిన ప్రకటనను టిజి డైరెక్టరేట్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ విభాగం తాజాగా విడుదల చేసింది. ఈ పథకానికి ఎంపికైన విద్యార్థులకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఏడాదికి మొత్తం పన్నెండు వేల రూపాయలు స్కాలర్‌షిప్‌గా అందిస్తారు. 9వ తరగతి నుంచి ఇంటర్ పూర్తయ్యే వరకు వీరికి స్కాలర్‌షిప్ అందుతుంది. ప్రభుత్వం విడుదల చేసిన మెరిట్ జాబితాలో మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల పెంచికల్ పేట్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినులు జాడి మౌనిక, గోలేటి వంశిత ఎన్ఎంఎంఎస్ లో ఎన్నికైనారు. గురువారం ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. విజయనిర్మల, ఉపాధ్యాయ బృందం వారికి పుష్పగుచ్ఛం అందించి శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్తున్న ఎస్పికి సన్మానం



ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : జిల్లా ఎస్పిగా 30 నెలల పాటు విధులు నిర్వహించిన సురేష్ కుమార్ బాలానగర్ డిసిపి గా బదిలీ కావడంతో మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయనను పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. గిరిజన ప్రాంతంలో కమ్యూనిటీ పోలీసింగ్ విధానం చేపట్టి ఇక్కడి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని పలువురు ఆయనను ప్రశంసించారు. జిల్లా పోలీస్ అధికారిగా కాకుండా ప్రజలతో మంచిగా అందరితో స్నేహపూర్వకంగా ఉంటూ ప్రజలు పోలీసులు అనే భేదం లేకుండా సమన్వయం చేస్తూ జిల్లాలో శాంతి భద్రతలను కాపాడడంలో తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ఎస్పిని సన్మానించిన వారిలో జడ్‌పిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, ప్రెస్ క్లబ్ సభ్యులు సురేష్, వేణుగోపాల్, శ్రీనివాస్, ఖలీల్ ,సంతోష్, సతీష్, రాందాస్, మీర్జా పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు యూనిఫామ్‌లు అందించాలి..



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ జిల్లాలో బెస్ట్ అవైలబుల్ పాఠశాల స్కీం కొనసాగిస్తున్నటువంటి రవి హైస్కూల్లో విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాల్సిన పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్ యూనిఫామ్ లు ఇవ్వాలని బిల్లులు రాలేవని కరణంతో కళాశాల యాజమాన్యం,తల్లిదండులు వద్ద డబ్బులు తీసుకోవడం సహించేది లేదని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి జిల్లా డి.ఎస్.డబ్ల్యు.ఓ అధికారి రాజేశ్వర్ గౌడ్ ని కలిసి వినతి పత్రం ఇచ్చారు.రెండు రోజులలో విద్యార్థులకు పుస్తకాలు యూనిఫామ్ లు ఇవ్వకపోతే విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి కలెక్టర్ ఆఫీస్ ముట్టడిస్తామని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు అశోక్ సురేష్ రాజేశ్వర్,లత,గౌతమ్,భూమన్న తదితరులు ఉన్నారు.

## ఎన్నికల నిర్వహణలో నిర్మల్ జిల్లా పోలీస్ అధికారులు పనితీరు అభినందనీయం

### తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రశంస..

ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి : సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో కీలకంగా నిలిచిన పోలీస్ అధికారులు,సిబ్బంది పనితీరు అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రశంసించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో శ్రమించిన పోలీస్ అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల విధుల నిర్వహణలో అధికారులు,సిబ్బంది శ్రమించిన తీరు స్ఫూర్తిదాయకంగా నిలిచింది.ఈ ఎన్నికల్లో పోలీసులు ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయంతో పనిచేయడం ద్వారా ఎన్నికల నిర్వహణ మరింత సులభతరం అయిందని తెలిపారు.మీ అందరి కృషి వల్ల ఎన్నికలు ఎలాటి అవాంచనీయ సంఘటనలు లేకుండా నిర్వహించగలిగామని ఎస్పీ జిల్లా పోలీసు సిబ్బంది నీ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో,నిర్మల్ డిఎస్పీ గంగారెడ్డి,వివిధ పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు,ఆర్.ఐలు పాల్గొన్నారు.

## నిర్మల్ డిపోకు అవార్డుల పంట..



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థలో ఆదిలాబాద్ రీజియన్ పరిధిలో డ్యూటీ లో ఉత్తమ ప్రతిభ కనబరచిన 11 మంది డ్రైవర్,కండక్టర్ లకు రిజినల్ మేనేజర్ సోలొమాన్ ప్రగతి చక్ర అవార్డు,ప్రశంసా పత్రాలు అందజేశారు.ఆర్టీసీ లో డ్రైవర్,కండక్టర్లు ఎనలేని కృషి చేసి డిపో ను ప్రగతి పథమ్‌లో నడుపుతున్నారని వీరి కృషి ని అభినందించలేక ఉండలేమని మిగితా ఉద్యోగులు వీరి లాగే ఎన్నో అవార్డులు తీసుకోని డిపో ను రాష్ట్రములోనే అగ్ర స్థానములో ఉంచాలని రీజినల్ మేనేజర్ పేర్కొన్నారు.కార్యక్రమములో డిప్యూటీ రీజినల్ మేనేజర్లు ప్రణీత్,ప్రవీణ్,పి.వో.జిల్లా నిర్మల్ డిపో మేనేజర ప్రతిమరెడ్డి ఆదిలాబాద్ డిపో మేనేజర్ కల్పనా,ఆసిఫాబాద్ డిపో మేనేజర్ విశ్వనాథ్ అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

## మంచినీటి వాటర్ ట్యాంక్ పైప్ లైన్ లీకేజీ

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గల మంచినీటి వాటర్ ట్యాంక్ వద్ద పైపు లైన్ అనుసంధానం చేసే పైప్ లైన్లు నుంచి మంచినీరు వృథాగా పోతుంది. గత కొద్ది రోజుల నుంచి ఈ పరిస్థితి ఇలానే కొనసాగుతుంది. పైప్ లైన్ లీకేజీ కారణంగా రో జు చాలా మంచినీరు వృథాగా పోతుంది. కొద్ది రోజుల నుంచి ఇక్కడ పైప్లాన్ లీకేజీతో నీరు ఇలా వృథాగా పోతున్న కనీసం అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నీరు వృథా పోకుండా అధికారులు స్పందించి పైపు లైన్ లీకేజీకి చర్యలు తీసుకోవాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

## ఒరిగిన విద్యుత్ స్తంబం

### పొంచి ఉన్న ప్రమాదం

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలం పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాత్రాజులపల్లి గ్రామానికి చెందిన బండారి రవికి చెందిన పంట పొలంలో 11 కెవి విద్యుత్ స్తంభం ఒకవైపుగా ఒరిగింది. గత కొద్దిరోజులుగా వీస్తున్న ఈదురు గాలుల కారణంగా ఈ విద్యుత్ స్తంభం ఓ వైపు ఒరిగింది. దీంతో ఆ రైతు ఎప్పుడు జరుగుతుందోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నాడు. గత 20 రోజుల నుంచి పరిస్థితి ఇదే విధంగా ఉందని, దీనిపై తాను అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని సదరు రైతు బండారు రవి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ నెలకొరిగి ప్రమాదం జరగక ముందే సంబంధిత శాఖ అధికారులు స్పందించి, ఒరిగిన విద్యుత్ స్తంభాన్ని పునరుద్ధరించాలని సదరు రైతులు కోరుతున్నారు.

## నూతన కలెక్టర్‌ను సన్మానించిన ఎంపీపీ



**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కోయ శ్రీ హర్ష కలెక్టర్ ను రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమరయ్య గౌడ్ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం రామగిరి మండలంలోని పలు అభివృద్ధి సంక్షేమ విషయాలపై చర్చించారు. వారి వెంట మంథని అసెంబ్లీ నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ మండల ఆర్గనైజింగ్ డైరెక్టర్ యూత్ నాయకులు బంకు మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

## పెద్దమ్మ ఉత్సవాల జోగు కార్యక్రమం

**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో గల మల్లిఖార్జున నగర్ లోని ముదిరాజ్ కులబాంధవుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం రోజున గ్రామంలో ముదిరాజ్ కులాబాందవులు ఇంటింటికి తిరుగుతూ జోగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల బాందవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారులపై ఆగ్రహించిన జిల్లా పాలనాధికారి రాజర్షీ షా...

### అమ్మ ఆదర్శ పనుల నాణ్యతపై ఆగ్రహం ...

**ప్రజాపక్షం/నేరడిగొండ :** మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనుల నాణ్యత పై జిల్లా పాలనధికారి అసహనం వ్యక్తం చేశారు.అభివృద్ధి పనులలో నాణ్యతలో ఎటువంటి ప్రమాణాలు పాటించకుండా ఇ ష్టరీతిన పనులు చేయడం వల్ల వచ్చిన నిధులను వృధా చేయడం తప్ప విద్యార్థులకు ఒరిగిందేమీ లేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ పనులపై జిల్లా అధికారులను మండల అధికారులను పనుల నాణ్యత పర్యవేక్షణ కొరవడిందని అసహనం వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం మొదలై నేటికీ వారం రోజులు గడుస్తున్నా ఇప్పటికీ కావలసిన అకాడమీ పుస్తకాలు అందించకుండా విద్యార్థుల భవిష్యత్తును వృధా చేస్తున్నారని చెప్పేసి మండల విద్యాశాఖ అధికారి, జిల్లా సంబంధిత అధికారులపై అసానం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కావలసిన అకాడమీ పుస్తకాలపై తగిన సమాచారాన్ని అందించాలని ఆదేశిఒంచారు. అనంతరం మండల ఏపీఎం, అమ్మ ఆదర్శ పాఠశాలల సెక్టోరియల్ అధికారి. ఏఈడిఈ లపై పనుల పర్యవేక్షణలో లోపం కొరవడిందని సున్నితంగా వ్యక్తం అసహనం వ్యక్తం చేశారు.పనులపై శ్రద్ధ వహించి కొనసాగించాలని ఆదేశించారు. జిల్లా పాలనాధికారి రాజర్షి షా నేరడిగొండ మండలం కోర్టికల్(బి) మండల ప్రాథమిక పాఠశాల,నేరడిగొండ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా నేరడిగొండ లోని జెడ్ పిఎస్ఎస్ స్కూల్ లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించి, రుచికరమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని అన్నారు. సరుకులు, కూరగాయలు, ఆకుకూరలు, పప్పుదినుసులు, తదితర తడి లేకుండా శుభ్రమైన చోట భద్రపరచాలని, వర్షాకాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. విద్యాభోధన విద్యార్థుల ప్రగతి పై దృష్టి కేంద్రీకరించి ప్రతీ నెల మూడవ శనివారం పిటిఎం కార్యక్రమాన్ని నిర్వహించాలని,పేరెంట్స్, టీచర్ సమావేశాలలో విద్యార్థుల విద్యా మానసిక సామర్థ్యాలను పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయాలని, పరిసరాలు, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కోరిటికల్ బి నేరడిగొండ ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ ద్వార చేపడుతున్న నిర్మాణ పనులను పరిశీలించి, బోర్, త్రి ఫేస్ విద్యుత్ కనెక్షన్,టాయిలెట్స్,పాఠశాల గదులు త్వరగాపూర్తి చేయాలని తెలిపారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించారు. విద్యార్థుల మెజర్మెంట్(కొలతల) ప్రకారం యూనిఫాం కుట్టాలని, ఈ సందర్భంగా కొరిటికల్ బి మండల ప్రాథమిక పాఠశాలలో ఏకరూప దుస్తుల పంపిణీలో కొలతల ప్రకారం



యూనిఫాం కుట్టనందును అసహనం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయురాలు అనితని విద్యార్థులకు ఏం బోధిస్తున్నారు. పాఠాలు అర్థమయ్యేలా చెబుతున్నారా. తదితర వివరాలు అడిగి తెలుసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పించడం జరిగిందని, ఎక్కువ సంఖ్యలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చెర్పించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వందశాతం అడ్మిషన్లు జరగాలని తెలిపారు. అలాగే పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలి తెలిపారు. విద్యార్థులతో మట్లాడుతూ మధ్యాహ్నం భోజనం ఎలా ఉంది, కోడి గ్రుడ్లు వారానికి ఎన్నిసార్లు ఇస్తున్నారు. టీచర్లు పాఠాలు అర్థమయ్యేలా చెబుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, పద్మా, తహసిల్దార్ సంతోష్ రెడ్డి, ఆర్ అండ్ బి అధికారి, అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్, సీడీపీఓ, ఎంపీఓ లక్ష్మ ణ్ పాల్గొన్నారు.

## ఇపి ఆపరేటర్ల ట్రెయినీ డ్రైవింగ్ పరీక్షలను ప్రారంభించిన జిఎం



**ప్రజాపక్షం/రామగిరి :** ఇ.పి.ఆపరేటర్ల ట్రెయినీ (కేటగిరీ5) ఉద్యోగ నియామకాలకు సంబంధించి సింగరేణి సంస్థ అంతర్గత అభ్యర్థుల కోసం స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న డ్రైవింగ్ నైపుణ్యతా పరీక్షలను మంగళవారం ఆర్.జీ 3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు ప్రారంభించారు. అనంతరం పరీక్ష జరుగు విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో మూడు రోజుల పాటు అనగా 18 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు రామగుండం2, రామగుండం 3, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఏరియాల అభ్యర్థులకు డ్రైవింగ్ నైపుణ్యతా ప్రాక్టికల్ పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని అన్నారు. అభ్యర్థులు పరీక్షలకు నిర్ధేశిత సమయంలో హాజరై తమ ప్రతిభను కనబరిచి అర్హత సాధించాలని ఆకాంక్షించారు. ఈ నైపుణ్యతా పరీక్షలలో అర్హత సాధించినవారు ఈ నెల 30వ తేదీన నిర్వహించే వ్రాత పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్, ఎస్వోటుజిఎం జి.రఘుపతి, కార్పొరేట్ పర్సనల్ డీజీఎం విలాస్ శ్రీనివాస్ పొద్దార్, ఇంచార్జ్ ఏరియా ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, డీజీఎం ఐ.ఈ కె.చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇ.లక్ష్మీ నారాయణ, అధికారులు కే.మారుతి, గుర్రం శ్రీహరి, వి.సునీల్ ప్రసాద్, వేణుగోపాల్, రాజేశం, జి.వి.వి. సత్యనారాయణ, లింగమూర్తి, జనార్ధన్ తోపాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌కు వినతి

**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలంలో ఒకే ఒక ఆధార్ సెంటర్ వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెంటనే మరొక ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని మంగళవారం తాసిల్దార్ రామచంద్రరావుకు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మొల్మూరిశ్రీనివాస్ పటేల్ వినతి పత్రం అందజేశారు. రామగిరి మండలం జనాబాలో, విస్తీర్ణం లో చాలా పెద్దదని,మండల ప్రజలు ఆధార్ అప్డేట్, మార్పులు చేర్పులు మరియు మొబైల్ నెంబర్ లింక్ వంటి పనులు చేసుకోవడానికి ఆధార్ సెంటర్ కి వెళితే అక్కడ లైన్ లో నిలబడాల్సి వస్తుందని ఒక్కోసారి టోకెన్ తీసుకొని ఒకటి రెండు రోజులు వేచి చూడాల్సి వస్తుందని అత్యవసరం ఉన్న వారు మంథని, కమాన్పూర్, గోదావరిఖని కి కూడా వెళ్తున్నారని దీంతో ఆర్థిక భారంతో పాటు వృద్దులు, నిరక్షరాస్యులు, మహి




ళలు చాలా ఇబ్బందులు పడుతున్నారని కావున రామగిరి మండలంలో అదనంగా మరొకటి లేదా రెండు ఆధార్ సెంటర్ లను మరియు మీ సేవ కేంద్రాలని కూడా ఏర్పాటు చేయాలని ఈ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ, నీహారిక, వినతి పత్రం అందజేసిన వారిలో సెంటీనరీ కాలనీ పట్టణ అద్యక్షులు తీగల శ్రీధర్, సీనియర్ నాయకులు మేరుగు శ్రీకాంత్, కందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ యువకులకు ఉచిత శిక్షణ



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ట్రైనింగ్ రీసెర్చ్ ఐడిటిఆర్ ఆధ్వర్యంలో గ్రామీణ యువకులకు లైట్ మోటార్ వెహికల్ ఎల్ఎంబి, హెవీ మోటార్ వెహికల్ హెచ్ఎంవి లో 3 నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వనున్నట్లు IDTR / TIDES తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ సెక్రటరీ కమ్ ప్రిన్సిపాల్ వీ. దురై మురుగన్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అశోక్ లేలాండ్ లిమిటెడ్ మధ్య జాయింట్ వెంచర్ ఆధ్వర్యంలో ఒక ప్రొఫషనల్ డ్రైవర్ లేదా ఓనర్ కమ్ డ్రైవర్‌గా మారేందుకు అవకాశమని పేర్కొన్నారు.

### ఎల్ఎంవి, హెచ్ఎంవి అభ్యర్థులకు సాధారణ ఎంపిక ప్రమాణాలు

ప్రొఫషనల్ డ్రైవర్ కావాలనే అభిరుచి ఉండి, 20 నుంచి 28 మధ్య వయస్సు ఉండాలి, పదవ తరగతిలో ఉత్తీర్ణత లేదా ఫయిల్ అయిన ఫర్వాలేదని పేర్కొన్నారు. అభ్యర్థి ఎత్తు 160 సెం.మీ పైన సుమారు 5.25 అడుగులు ఉండాలని స్పష్టం చేశారు. హెచ్ఎంవి శిక్షణ కోసం, ఒక సంవత్సరం ఎల్ఎంవి లైసెన్స్ పూర్తి చేసి ఉండాలి. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు పదవ తరగతి. సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, కుటుంబ ఆదాయ ధృవీకరణ పత్రం, సొంత బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీలు, 6 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని సూచించారు.

## కలెక్టర్‌ను కలిసిన అధికారులు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందీప్ కుమార్ ఝా ను మంగళవారం పలువురు అధికారులు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అధికారుల సంఘం (డిఓఏఆర్ఎస్), తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్(TNGO"s), తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (TRESA) అధ్యక్షులు, సభ్యులు, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు కలెక్టర్ కు పుష్పగుచ్చాలు అందజేశారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం త్వరగా చేపట్టాలి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీ ప్రతి సంవత్సరం అందించినట్లు ఈ సంవత్సరమునకు గాను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 7000 పైగా సొసైటీలకు ఉచిత చేప పిల్లల పంపిణీ చేయలి. ఏప్రిల్ మే నెలలో ఆన్లైన్లో టెండర్ల నోటిఫికేషన్ వచ్చి టెండర్ల ప్రక్రియ పూర్తిచేసుకుని ఆగస్టు నెలలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం మొదలుకొని డిసెంబర్ చివరికల్లా తెలంగాణ రాష్ట్రంలో అన్ని చెరువులు కుంటల్లో రిజర్వాయర్లలో చేప పిల్లలను వదలడం జరిగింది. దీనిలో భాగంగా రాజన్న సిరిసిల్లకు చెందిన మూడు రిజర్వాయర్లు మిడ్ మానేర్ అనంతగిరి అప్పర్ మానేరు మరియు 440 చెరువులలో చేప పిల్లలు వదలాల్సి ఉంది, దీనికి గాను కోటి నలభై లక్షల చేప పిల్లలను తెలంగాణ ప్రభుత్వం వదలాల్సి ఉంది దానితో మత్స్యకారులకు చాలా ఉపయోగకరంగా జీవనోపాధి కలుగుతుంది. ఈ సంవత్సరం కూడా త్వరగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టి అందజేయాలని మత్స్యకారులు ప్రభుత్వం కోరడం జరుగుతుంది.

## సినిమా థియేటర్‌లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** జిల్లాలోని సంగీత సినిమా థియేటర్ లో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు, ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించడం జరిగిందని పెద్దపల్లి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్ తెలిపారు.మంగళవారం అగ్నిమాపక శాఖ సంచాలకుల ఆదేశాల మేరకు పెద్దపల్లి పట్టణంలోని సంగీత సినిమా థియేటర్ నందు తనిఖీ నిర్వహించి అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

సినిమా థియేటర్ లో పొగ త్రాగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆదేశించామని, ఒకవేళ అగ్ని ప్రమాదం సంభవించినచో సిబ్బంది ఎలా స్పందించాలో వివరించామని, ఇసుక బకెట్ లలో 6 నెలలకు ఒకసారి పాడి ఇసుకను మార్చాలని ఆదేశించామని, ఫైర్ హైడ్రేంట్స్ కు సరిపడు నీరు ఉండేలా చూసుకోవాలని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫైర్ మాన్ కె.శ్రీనివాస్, పి.నరేందర్, తదితరులు పాల్గొన్నారు.